బుధవారం
WEDNESDAY
11.6.2025
హైదరాబాద్
HYDERABAD

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సంపుటి (Volume): 15
సంచిక (Issue): 6
వెల (Price) రూ.6.50

పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 12+4+8 Pages NIPUNA supplement

నీళ్లు చెప్తున్న నిజం.. కాళేశ్వరం

ఎవరనుకున్నారు? గోదావరి ఉరకలెత్తి 200కు పైగా కిలోమీటర్లు దాటి కోదాడ చేరుతుందని! ఎవరు కలగన్నారు? పూడికతో వట్టిపోతున్న శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం జరుగుతుందని! ఎవరనుకున్నారు? 600 అడుగుల ఎత్తుమీద ఉన్న తెలంగాణ భూములను నదీజలాలు ఎదురెక్కి సస్యశ్యామలం చేస్తాయని! ఎవరనుకున్నారు? ఎములాడ రాజన్న పాదాలను గోదావరి జలాలు అభిషేకం చేస్తాయని! అప్పటిదాకా అధికారంలో ఉన్నోళ్లందరూ ఎత్తుమీద ఉంటే నీల్లెట్ల వస్తయ్ అన్నోళ్లే! 'ఎందుకు రావు?' అనుకున్నాడు కాబట్టే కేసీఆర్ దార్శనికుడు. 'తెచ్చి చూపిస్త' అని పట్టుబట్టాడు కాబట్టే ఆయన తెలంగాణ సాధకుడు.

మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో దేశ ప్రధానే చెప్పారు. 'కేసీఆర్ ఎప్పుడు కలిసినా నీళ్లగురించే మాట్లాడేవాడు. నీళ్లు ఆయన జీవితకాలపు మిషన్ అయిపోయింది' అని. ఆ నీళ్లకోసం కేసీఆర్ నిద్రలేని రాత్రులు గడిపారు. ఢిల్లీ చుట్టూ, మహారాష్ట్ర చుట్టూ తిరిగారు. కొండలు, గుట్టల ఎత్తుపల్లాలు కొలిచాడు. ముగ్గురు సీఎంలను మెప్పించి ప్రారంభానికి రప్పించారు. తెలంగాణ సకల దరిద్రాలకు నదీజలాలే పరిష్కారమని తెలిసినవాడు ఆయన. కరువులు, కన్నీళ్లు, వలసలతో గోసపడే తెలంగాణకు కాలం అందించిన పరిష్కారమే ఆయన. కేసీఆర్ ఓ జల స్వాప్నికుడే కాదు.. జలసాధకుడు, జల చోదకుడు కూడా! నదీజలాలకు నడక నేర్పినవాడు. భగీరథుడు ఆకాశగంగను నేలకు దించితే.. పాతాళ గంగను పైకి తెచ్చి పచ్చని తెలంగాణను సృష్టించిన అపర భగీరథుడు కేసీఆర్. ఆయన గోదావరి ఉత్తుంగ తరంగాల తుంపరల మీద పరుచుకున్న ఇంద్రధనుస్సు.

ఆ దార్శనికుడిని ఎదుర్కోలేక నీలాపనిందలు. విచారణల పేర వేధింపులు. రాజకీయ కక్షసాధింపులు. కుట్రలు, కుత్సితాలు. కానీ గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే.. కుతంత్రాలకు ఆర్భాటం ఎక్కువ. ఆయుష్షు తక్కువ. అయినా మాయా జూదంలో గెలిచిన కౌరవులే కురుక్షేత్రంలో కుక్కచావు చచ్చారు!! అందుకే ధర్మం జయించు గాక. అధర్మం నశించుగాక!! తన నేలకోసం అనేక యుద్ధాలను చేసిన కేసీఆర్.. తన ప్రజలకోసం అనేక అగ్ని పరీక్షలు దాటి పులుకడిగిన ముత్యంలా మెరిసిన కేసీఆర్.. కాళేశ్వర కమిషన్ విచారణతో గంగాపునీతమవడం ఖాయం!

నేడు ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

బీఆర్కే భవన్‌కు రానున్న మాజీ సీఎం

తెలంగాణ ముఖచిత్రం మార్చిన కాళేశ్వరం

జస్టిస్ పీసీ ఘోష్

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై విచారణకు ఏర్పాటైన కమిషన్ ముందుకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బుధవారం హాజరుకానున్నారు. కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ ఆయనను విచారించనున్నారు. అన్నిదశల్లో విచారణ పూర్తిచేసిన జస్టిస్ ఘోష్ ప్రస్తుతం రాజకీయ ప్రముఖుల విచారణ ప్రారంభించారు. ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్‌రావు, ఈటల రాజేందర్ విచారణకు హాజరయ్యారు. ఈ క్రమంలో చివరగా మాజీ సీఎం కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. తొలుత 5న విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. 11న వచ్చేందుకు అవకాశమివ్వాలని కేసీఆర్ కోరగా కమిషన్ అంగీకరించింది. బుధవారం ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్‌లో కొనసాగనున్న కమిషన్ బహిరంగ విచారణకు కేసీఆర్ హాజరుకానుండగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజల్లో ఉత్కంఠ నెలకొన్నది. ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్ విచారణకు హాజరై అనేక అంశాలను వెల్లడించారు. ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు రీ-డిజైన్ ఎందుకు చేయాల్సి వచ్చిందో? మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిర్మాణ ఆవశ్యకత, తీసుకున్న నిర్ణయాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అధ్యయనాలను కమిషన్‌కు వివరించారు. తాజాగా కమిషన్ ఎదుటకు కేసీఆర్ హాజరుకానుండగా సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

కేసీఆర్ మూడేండ్లలోనే కాళేశ్వరం కట్టి చూపించారు. ఊరూరుకూ నీళ్లిచ్చారు. అంత వేగంతో కాకపోయినా దశాబ్దానికి ఒక్క ప్రాజెక్టునైనా పూర్తిచేయడం కాంగ్రెస్‌కు చేతకాలేదు. దశాబ్దాల తరబడి పనులను సాగదీయడం.. ప్రాజెక్టును మధ్యలోనే వదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు కొత్తకాదు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలాగే నడిమిట్ల వదిలేసిన ప్రాజెక్టులెన్నో! వృథా అయిన ప్రజాధనం ఎంతో!! కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యానికి బలైన మరో రెండు ప్రాజెక్టులివీ..

కాంగ్రెస్ పాలకుల నిర్మాణ కౌశలానికి తార్కాణాలివీ..

రూ.100 కోట్లు 'కృష్ణా'ర్పణం!

శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్తుకేంద్రం కోసం 2004లో సపోర్ట్ డ్యాం ప్రతిపాదన
వజ్రాలమడుగు వద్ద టెయిల్‌పాండ్ నిర్మాణం
ఒక టీఎంసీ నిల్వ ఉండేలా రివర్స్ పంపింగ్
పదేండ్లపాటు పూర్తిచేయని కాంగ్రెస్ సర్కార్
వినియోగంలోకి రాకుండానే డ్యాం ధ్వంసం
మరమ్మతులు కాదు.. మొత్తం కూల్చి కట్టండి
ఐఐటీ బృందం నివేదిక.. అదీ కాంగ్రెస్ ఘనత

రాజధానిలోనూ కొసెల్లని టన్నెల్!

- 2009లో మొదలై.. 16 ఏండ్లయినా పూర్తికాని కాంగ్రెస్ మార్కు ప్రాజెక్టు ›2
- రోడ్ల కింద సొరంగ మురుగునీటి వ్యవస్థ
- ట్రెంచ్‌లెస్ టెక్నాలజీతో 5 కి.మీ పనులు
- నడిమిట్ల ఇరుక్కున్న టన్నెల్‌బోర్ మెషీన్
- 76 కోట్లతో ప్రారంభం.. పెరిగిన వ్యయం
- మధ్యలోనే పారిపోయిన కాంట్రాక్టు సంస్థ
- నగరం నడిబొడ్డున నేటికీ ఒడవని కథ

నిలువరించలేక.. నిజం ఒప్పుకోలేక.. బనకచర్లపై బుకాయింపు!

రేవంత్ సర్కారు మౌనం వెనుక మతలబేమిటో!

- ఏపీకి వంతపాడుతున్న కేంద్రం.. చేష్టలుడిగిన రాష్ట్రం
- తెలంగాణ ప్రయోజనాలు పట్టకుండా కాలయాపన
- 5 నెలలక్రితం లేఖరాసి చేతులు దులుపుకొన్న వైనం
- మరోవైపు జీబీ లింక్‌పై డీపీఆర్‌కు ఏపీ సర్కార్ రెడీ ›2
- రూ.20 వేల కోట్లతో టెండర్లు పిలిచే దిశగా చర్యలు

- ఆవిర్భావంపై అంత కక్షా?!

'రాష్ట్రావతరణ' పాఠం రద్దు!

టెన్త్ పుస్తకాల్లోంచి తెలంగాణ ఆవిర్భావ పాఠం తొలగింపు
కాంగ్రెస్ పాలనలో అమరుల త్యాగాలకు మరో అవమానం
ఉద్యమ చరిత్ర చెరిపేస్తరా?.. తెలంగాణవాదుల ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): వేన వేల త్యాగాలు.. అమరుల బలిదానాలు.. 60 ఏండ్ల పాటు సబ్బండ వర్గాలు సాగించిన పోరాటాలు.. వెరసి తెలంగాణ ఆవిర్భావం. జూన్ 2 తెలంగాణ జాతి చరిత్రలో ఓ అరుదైన క్షణం.. అత్యద్భుతమైన కీలక ఘట్టం. ఆ మహోజ్వల ఘట్టాన్ని చరిత్ర పుటల్లోంచి మాయం చేసే కుట్రకు కాంగ్రెస్ పూనుకున్నది. నాడు రాష్ట్ర సాధన ఉద్యమంపై ఉక్కుపాదం మోపి ఆత్మబలిదానాలకు కారణమైన హస్తం పార్టీ నేడు ఆ ఉద్యమ చరిత్రను కూడా తుడిపేసేందుకు సిద్ధమైంది. భావి తరాలకు ఉద్యమస్ఫూర్తిని తెలపాల్సింది పోయి పాఠ్యాంశం నుంచే తొలగించింది. విద్యాశాఖను ›9వ పేజీలో

కొణతం దిలీప్ అరెస్ట్!

- శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి
- అర్ధరాత్రి నిర్మల్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- ఆయనపై ఏడాదిలో 15 అక్రమ కేసులు
- ఇది ప్రభుత్వ కక్షసాధింపు చర్య: హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : నిర్మల్ జిల్లాలో నమోదైన ఓ కేసు విషయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి కొణతం దిలీప్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అమెరికాలోని వర్జీనియాలో తన తండ్రి జ్ఞాపకాల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై స్వదేశానికి తిరిగివచ్చిన ఆయనను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు అదుపులోకి తీసుకొని అర్ధరాత్రి నిర్మల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏడాదిలోనే దిలీప్ మీద సుమారు 15 కేసులు పెట్టిన రేవంత్ ప్రభుత్వం ఆయనను పలుమార్లు అరెస్ట్ చేసింది. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ సర్కారును నిలదీస్తున్నందుకే ఆయనను కేసులతో వేధిస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి. నిరుడు ఆయనపై 'లుక్ ఔట్ సర్క్యులర్' కూడా జారీ చేసింది. ఈ సర్క్యులర్‌పై హైకోర్టులో పిటిషన్ వేసి నెలరోజులు అమెరికా వెళ్లి వచ్చేందుకు ›6వ పేజీలో

మంత్రుల 'గ్రేడ్'వార్!

అధిష్ఠానమే ఇచ్చిందంటూ ముఖ్యమంత్రి ఏ-బీ-సీ-డీ

- పనితీరుపై ఇద్దరికి 'డీ', మరొకరికి సీ-గ్రేడ్
- రేవంత్‌రెడ్డి గ్రేడింగ్‌పై అమాత్యుల ఆగ్రహం
- మీకేం గ్రేడ్ ఇచ్చిందంటూ ఎదురు ప్రశ్న!
- సీఎం గ్రేడ్‌నూ బయటపెట్టాలని డిమాండ్

హైదరాబాద్, జూన్10 (నమస్తే తెలంగాణ): మంత్రివర్గ సమావేశంలో మాటల యుద్ధం జరిగిందా? ముఖ్యనేతపైన సొంత వర్గం ఎమ్మెల్యేలకే నమ్మకం లేదని ఆయన మంత్రివర్గమే బాంబ్ పేల్చిందా? ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా సంపూర్ణంగా మద్దతు తెలిపే ఎమ్మెల్యేల సంఖ్యా బలం రోజురోజుకు తగ్గిపోతున్నదా? కాంగ్రెస్ పార్టీ అండ లేకుంటే 12 మంది ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనాయకుడి చేతిలో ఉండరా? అంటే గాంధీభవన్ వర్గాలు ఔననే అంటున్నాయి. ఇటీవల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రుల సమావేశం జరిగింది. మంత్రి సీతక్క మినహా మిగిలిన మంత్రివర్గమంతా ఈ సమావేశానికి హాజరైంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ ఎజెండాగా అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన సీఎం తీరా అక్కడికి వెళ్లాక అధిష్ఠానం రూపొందించిన నివేదిక అంటూ కొన్ని ప్రతులను మంత్రుల ముందు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీన్ని అధిష్ఠానం ప్రగతి నివేదికగా పేర్కొన్నదని, ఇప్పటి వరకు ఆయా శాఖల్లో ›6వ పేజీలో

శాఖలపై పీటముడి

- మంత్రులకు శాఖల కేటాయింపులో అయోమయం
- ప్రక్షాళనకు అధిష్ఠానం మొగ్గు.. సీఎం శాఖలను పంచే యోచన
- హోం, మున్సిపల్ శాఖలు తన వద్దే ఉండాలని రేవంత్ పట్టు
- సీనియర్ మంత్రులతో చర్చించాలన్న రాహుల్‌గాంధీ
- ఒక్కొక్కరుగా సీనియర్ మంత్రులకు ఢిల్లీ నుంచి పిలుపు
- భార్యతో కలిసి ఢిల్లీకి ఉత్తమ్, ఆ వెనకే భట్టి పయనం ›6

- నాయబ్ తహసీల్దార్‌కే అన్యాయం

రామకిష్టాపూర్‌లో ధాన్యం కుప్పలను చూపుతున్న నాయబ్ తహసీల్దార్, రైతు హరీశ్‌రావు

వడ్లరాశులు ఉండగానే సెంటర్ క్లోజ్

- కాంటా వేయని 800 క్వింటాళ్ల ధాన్యం
- 20 రోజులుగా 46 మంది రైతుల ఎదురుచూపు
- జగిత్యాల జిల్లా రామకిష్టాపూర్‌లో కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్వాకం ›9
- మిల్లర్ల వద్దకు వెళ్లాలంటూ ఉచిత సలహా

ఇప్పటికి రాలిన మట్టిపూలు 507 ›11
మరో రైతు ఆత్మహత్య
అప్పులు తీర్చలేక మనస్తాపం.. మెదక్ జిల్లా ఎలుకపల్లిలో విషాదం

ముహూర్తం

బుధవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-50. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: పౌర్ణమి పగలు 1-13 తదుపరి పౌర్ణమి. నక్షత్రం: జ్యేష్ఠ సాయంత్రం 8-11 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 12-15 నుంచి పగలు 1-54 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-49 నుంచి పగలు 12-42 వరకు. అమృతకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-19 వరకు. వటసావిత్రి వ్రతం.

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Venkobb Broiler CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
₹ 76	100	177
	Retail Live Bird kg	Skin Less kg
	122	201

Conditions Apply.
Issued in the interest of consumers

- యువ వికాసం.. ఆశలు ఛిద్రం

6.6 లక్షల దరఖాస్తుల తిరస్కరణ

రాజీవ్ యువ వికాసానికి 16.23 లక్షల దరఖాస్తులు
45 శాతం అప్లికేషన్లను రిజెక్ట్ చేసిన బ్యాంకులు
నిరుద్యోగుల ఆశలపై నీళ్లు కుమ్మరించిన సర్కారు
వ్యతిరేకత రాకుండా పథకం వాయిదా వేసే యోచన

కరీంనగర్, జూన్ 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరిట యువకులకు ఎన్నెన్నో హామీలు గుప్పించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత వాటిని తుంగలో తొక్కుతున్నది. అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతినెలా రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, విద్య ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటుచేసి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తామని హామీలు ఇచ్చింది. అయితే, అందులో ఏ ఒక్కటీ అమలు చేయకపోగా, 'రాజీవ్ యువ వికాసం' పేరిట కొత్త పథకాన్ని తెరపైకి తెచ్చి యువకుల్లో ఆశలు రేపింది. నాలుగు క్యాటగిరీలుగా రూ. 50వేల నుంచి రూ.4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇస్తామని ఊదరగొట్టి ›12వ పేజీలో